## క్రొత్త సంఘాలను స్థాపించుట

పిల్లలకు బోధించేవారు C7b చదివి అధ్యయనం చేయాలి.

**ప్రార్థన :** ప్రియమైన ప్రభువా, శిష్యులను తయారుచేయాలన్న నీ ఆజ్ఞకు విధేయులం కావడానికి దయచేసి సహాయం చేయండి. పరిశుద్ధాత్మ శక్తి ద్వారా విశ్వాసులెవరూ లేనిచోట క్రొత్త సహవాసాలను ఏర్పర్చడానికి సహాయం చేయండి.


**1. క్రొత్త సంఘాలను మరియు సహవాసాలను ప్రారభించడానికి ప్రార్థనతోనూ దేవుని వాక్యంతోనూ సిద్ధపడండి.**

యేసును వెంబడించేవారి కూడికను "సహవాసం" లేదా "సంఘం" అని అంటారు.

క్రొత్త విశ్వాసులు నిజమైన శిష్యులుగా మారాలంటే వారికి మీరేమి బోధించాలో మత్తయి 28:18–20లో కనుగొనండి. (జవాబు:వారు బాప్తీస్మం పొంది యేసు ఆజ్ఞలకు లోబడాలి. తొలి క్రైస్తవ సంఘం ఆ ఆజ్ఞలన్నింటికి ప్రారంభం నుండే లోబడింది. ఈ విధానంలో అపొస్తలులు ఎక్కడైతే శిష్యులను తయారు చేశారో అక్కడ సంఘాలు విస్తరించాయి.

తొలి క్రొత్త నిబంధన సంఘంలోని విశ్వాసులు యేసు ఆజ్ఞలకు ఎలా విధేయులయ్యారో అ॥కా॥ 2:37–47లో చూడండి.

- నూతన విశ్వాసులు యేసు ఆజ్ఞలలో మొట్టమొదట ఏ ఆజ్ఞకు లోబడాలని పేతురు చెప్పాడు? *(38వ వచనం)*



- విశ్వాసులుగా పరిగణించబడాలంటే పశ్చాత్తాపపడిన పాపులు ముందుగా ఏ ఆజ్ఞకు లోబడాలి? *(41వ వచనం)*
- క్రొత్తగా బాప్తీస్మం పొందిన విశ్వాసులు యేసు ఆజ్ఞాపించినట్టుగా ఏ నాలుగు అభ్యాస క్రియలకు తమ్మును తాము అంకితం చేసుకోవాలి. *(42వ వచనం)*
- 42వ వచనంలోని ఏ అంశాలు విశ్వాసులు ఒకరినొకరు ప్రేమించుకొన్నారని స్పష్టంగా తెలియజేస్తున్నాయి? (అపొస్తలుల బోధను స్వీకరించడం, ప్రభువు మరణాన్ని జ్ఞాపకం చేసుకొంటూ రొట్టె విరవడం, సహవాసం మరియు ప్రార్థన)
- వారి ప్రేమగల సహవాసం యేసు ఇచ్చిన మరే ఆజ్ఞకు లోబడేలా చేసింది? *(44–45 వచనాలు)*
- మీ సహవాసానికి ఎటువంటి వ్యక్తులనిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు? *(ఎఫెసి 4:11–12 చూడండి)*

  ఆ ఐదురకాల వ్యక్తులలో ఏ రెండు రకాల వ్యక్తులు క్రొత్త సహవాసాలను స్థాపించేలా ఇతరులను నడిపిస్తారు?

  *(జవాబు : అపొస్తలులు మరియు సువార్తికులు)*

**క్రొత్త సంఘాలను మరియు సహవాసాలను స్థాపించడానికి మార్గదర్శక సూత్రాలు**

**మార్గదర్శక సూత్రం 1 :** స్థానిక ఆచారాలకు తగిన పద్ధతులను పాటించండి. ప్రతిసారీ ఒకే పద్ధతిని పాటించవల్సిన అవసరంలేదు. చాలా సంఘాలు ఈ క్రింది మూడు పద్ధతులలో ఏదో ఒక పద్ధతి ద్వారా ప్రారంభించబడతాయి. వాటిలో మీకు అనువైన పద్ధతేదో ఎన్నుకొండి.

1. **స్థాపించడం లేదా నాటడం :** ఒక సంఘ స్థాపకున్ని లేదా సంఘాన్ని స్థాపించే ఒక చిన్న దళాన్ని తల్లి సంఘం ఇతర సంస్కృతీ సంప్రదాయాలు కలిగిన ప్రజలలోకి పంపిస్తుంది. ఉదా : అ॥కా॥ 13:1–3.
2. **జన్మనివ్వడం :** ఒక సంఘానికి చెందిన సభ్యులు తమ చుట్టుపక్కల సమాజాలలో సువార్తనందిస్తారు క్రొత్త విశ్వాసులను శిష్యులుగా తీర్చిదిద్దుతారు, మరియు ఆ సమాజానికి చెందిన వారిని క్రొత్త నాయకులుగా చేస్తారు. ఈ విధానంలో ఎవరూ తమ తల్లి సంఘాన్ని విడిచి వెళ్ళవల్సిన అవసరంలేదు. అపొస్తలుల కార్యములు 10వ అధ్యాయం ఉదాహరణ నిస్తుంది.
3. **గూడుకట్టడం :** తల్లి సంఘానికి చెందిన కొంతమంది సభ్యులు సంఘాన్ని వదిలి వెళ్ళి క్రొత్త సహవాసాన్ని ప్రారంభించి, దానిలో ప్రధాన పాత్ర పోషిస్తారు. నగరాలలో ఉండే పెద్దపెద్ద సంఘాలకు ఇది బాగా వర్తిస్తుంది. అయితే అటువంటి విధానానికి మనకు వాక్యంలో ఉదాహరణ కనిపించదు.

**మార్గదర్శక సూత్రం 2 :** మీకు తెలిసిన వారున్న చోట పనిచేయండి. సువార్తికులు తమ స్నేహితులు మరియు బంధువులున్న చోట సేవ ప్రారంభిస్తే, అక్కడ క్రొత్త సంఘాన్ని స్థాపించడం సులభమవుతుంది.

**మార్గదర్శక సూత్రం 3 :** సువార్తకు బాగా స్పందించే వారిమీద దృష్టి కేంద్రీకరించండి. ఒకవేళ ప్రజలు స్పందించకపోతే "పాదాల ధూళి" దులపమని చెప్పిన యేసు ఆజ్ఞను జ్ఞాపకం చేసుకొండి. వేరువేరు నేపథ్యాల నుండి వచ్చిన ప్రజల మధ్య అపోహలు అపార్థాలవల్ల కొన్ని సార్లు క్రొత్త సంఘాలు విఫలమవుతాయి. ఒక పెద్ద సంఘాన్ని స్థాపించడం కన్నా చాలా చిన్న సంఘాలు స్థాపించడం తేలిక ఎందుకంటే పెద్ద సంఘాలలో గలతీయ సంఘంలోవలె విశ్వాసులలో చాలా విభేదాలుంటాయి. (ఒక వేళ మీకు ఈ విషయం తెలియకపోతే అపొస్తలుడైన పౌలు గలతీలోని సంఘానికి వ్రాసిన పత్రికను చదవాలి)

**మార్గదర్శక సూత్రం 4 :** విశ్వాసులు వారానికి ఒకసారి ఆరాధనకు కూడుకోవడం ప్రారంభించిన తర్వాత కూడ సౌవార్తీకరణ కొనసాగించండి. విశ్వాసులు కూడుకోవడం ప్రారంభించగానే తమ పని అయిపోయిందని స్థాపకులు భావించడంవల్ల కొన్ని సంఘాలు విఫలమయ్యాయి.

**మార్గదర్శక సూత్రం 5 :** ఆరాధన సమయానికి కార్యక్రమాన్ని చక్కగా తయారుచేసుకొండి. కొంత మంది సోమరులైన నాయకులు ఆరాధనను అర్థవంతంగా నడిపించ లేకపోవడంవల్ల కొన్ని సంఘాలు విఫలమౌతాయి.

**మార్గదర్శక సూత్రం 6 :** ప్రతి సేవకునికి తమ పనిని సరిగ్గా నిర్దేశించండి. ప్రతి ఒక్కరికి తామేం చేయాలో తెలుసునో లేదో నిర్ధారించుకొండి. ఒక్కొక్కరికి దేనిలో సామర్థ్యముందో ఆ పనిని చేసేలా చూడండి. తన భార్యకు ఏమి చేయడం ఇష్టమో ఏంచేయడం ఇష్టం లేదో ప్రతి సేవకునికి తెలిసి ఉండాలి. కొన్ని సంఘాలలో విశ్వాసులకు ఏ విషయాలలో సామర్థ్యం లేదో, అవే చేయమని వారిని బలవంతం చేయడంవల్ల ఆ సంఘాలు నిష్ఫలమైపోయాయి.

**2. మీ తోటి సేవకులతో కలిసి వారమంతా విశ్వాసులు చేయవల్సిన పనుల ప్రణాళికను తయారు చేయండి :**

మీ చుట్టు ప్రక్కల ప్రదేశాలలో ఎవరైతే నిర్లక్ష్యానికి గురైనారో వారి మధ్య క్రొత్త సహవాసాన్ని స్థాపించండి. ఒక విశ్వాసుల సమూహం క్రొత్త నిబంధన నిర్ధేశించిన పనులన్నీ ఎప్పుడైతే చేస్తుందో అప్పుడది ఒక సంఘమౌతుంది అంటే వారు ఇచ్చిన ఆజ్ఞలను మరియు ఆ ఆజ్ఞల ద్వారా చేయవల్సివచ్చే పనులను వారు నిర్వర్తించాలి. మీ సంఘం వారుగానీ లేదా మీరు స్థాపిస్తున్న క్రొత్త సహవాసాలుగాని ఇంకా అభివృద్ధి చెందవల్సిన అంశాలేవో క్రింది జాబితాలో గుర్తించండి. మీ జతపని వారితో కలిసి ప్రణాళిక రూపొందించి, దాని ప్రకారమే చేయండి.

[ ] యేసు కొరకు సాక్ష్యమిచ్చి, పశ్చాత్తాపం పొందిన పాపులకు బాప్తీస్మం ఇవ్వడం ద్వారా వారి విశ్వాసాన్ని స్థిరపర్చాలి.
[ ] క్రొత్త సంఘాలను, స్థాపించి, నిర్లక్ష్యం చేయబడిన ప్రజలు వద్దకు, సేవకులను పంపించాలి.
[ ] విశ్వాసులందరూ ఆరాధనలోనూ, ప్రభురాత్రి భోజనంలోనూ చురుకుగా పాల్గొనడానికి సహాయం చేయాలి.
[ ] సంఘంలో ప్రేమపూరిత వాతావరణం నెలకొల్పి, వివాహబంధాలను మరియు కుటుంబ జీవితాన్ని బలపర్చడం.

[ ] క్షమించే విషయంలో, సమాధానపడే విషయంలో సమస్య లెదుర్కొంటున్న వ్యక్తులకు, కుటుంబాలకు సహాయం చేయండి.

[ ] మీ సంఘం పవిత్రతను వెంటాడి దినదినం మార్పుచెంది పరిశుద్ధాత్మ శక్తితో రూపాంతరం చెందడానికి సహాయపడాలి.

[ ] ఇతరుల అవసరతలలో ఆదుకోవడానికి వారికి అవసరమైనది ఇవ్వాలి.

[ ] ప్రార్థించి, విజ్ఞాపనచేసి, అపవిత్రాత్మలకు వ్యతిరేకంగా ఆత్మీయ పోరాటం చేయాలి. కుటుంబాలు ప్రతి దినం కుటుంబ ప్రార్థన చేసేలా చూడాలి.

[ ] దేవుని వాక్యాన్ని ప్రజల జీవితాలకు అన్వయించి, తప్పు సిద్ధాంతాలను బోధించే నక్కలను తరిమివేయాలి.

[ ] కాపరులుగా పనిచేయగల నాయకులకు శిక్షణనిచ్చి క్రొత్త సహవాసాలకు కాపరులుగా నియయమించాలి.

[ ] విశ్వాసులందరూ తమకున్న వివిధ ఆత్మవరాల ద్వారా పరిచర్యచేసేలా కార్యక్రమాలు రూపొందించి, సంఘాలలో కార్యక్రమాలను పర్యవేక్షించాలి.

[ ] మీ ఇరుగు పొరుగు సంఘాలవారు కూడ ఆ కార్యక్రమాలు నిర్వహించేలా వారితో సహకరించాలి.

**3. రాబోయే ఆరాధన సమయం కొరకు కార్యక్రమాన్ని మీ జతపనివారితో కలిసి రూపొందించండి.**

మొట్టమొదటి క్రొత్త నిబంధన సంఘం ఏర్పడిన విషయాన్ని అ॥కా॥ 2:37–47 నుండి కథగా చెప్పండి. తర్వాత పైన ఇవ్వబడిన ప్రశ్నలడగండి.

**ఎఫెసి 4:11–12 నుండి,** క్రొత్త సహవాసాలు స్థాపించడానికి ఇతరులను నడిపించగల వ్యక్తులను దేవుడు మీ సంఘానికి ఇస్తానని చెప్పిన విషయాన్ని వివరించండి. ఆ విధంగా చేయగల వారి కొరకు దేవున్ని ప్రార్థించండి.

**మత్తయి 20:18–20లో** వ్రాయబడిన యేసు ఆజ్ఞను వివరించండి. దానివల్ల యేసు ఆజ్ఞకు లోబడే శిష్యులను మీరు తయారుచేస్తారు. మీ సంఘం యేసు చెప్పిన ప్రాథమిక ఆజ్ఞలన్ని ఎరిగిన సంఘమా కాదా నిర్ధారించుకొండి.

క్రొత్త సహవాసాలను స్థాపించడానికి పైన ఇవ్వబడిన ఆరు మార్గదర్శక సూత్రాలను వివరించండి.

పై జాబితాలో మీ సంఘం చేయాలని మీరు గుర్తించిన కార్యక్రమాలలో దేనినైనా వివరించండి. వాటిని అభివృద్ధి పర్చుకోవడానికి చేపట్టవల్సిన పద్ధతుల ప్రణాళిక తయారుచేసుకోవడానికి మీ విశ్వాసులకు సహాయం చేయండి. క్రొత్త సహవాసాలు స్థాపించినవారు తమ అభివృద్ధిని గూర్చిన నివేదికను ఎప్పటికప్పుడు పంపించాలని చెప్పండి.

పిల్లలు తాము సిద్ధపర్చుకొన్న అంశాలను ప్రదర్శించాలి. ఇద్దరు లేదా ముగ్గురు, ఒక గుంపుగా ఏర్పడి ఒకరికొరకొకరు ప్రార్థించాలి. క్రొత్త సహవాసాలను స్థాపించడానికి ప్రణాళికలను తయారుచేసుకోవాలి మరియు క్రొత్త నిబంధన నిర్దేశించిన ఏదైనా ఒక లక్షణాన్ని పెంపొందించుకోవడానికి కార్యక్రమాన్ని రూపొందించుకోవాలి.

అంతియొకయ సంఘంవలె క్రొత్త సంఘాలను స్థాపించడానికి సేవకులను పంపించాలి. (అ॥కా॥ 13:1–3)

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి అ॥కా॥ 2:42 మరియు 46 చదవండి. క్రొత్త సంఘాల వారు ప్రారంభం నుండే ప్రభురాత్రి భోజనాన్ని ఆచరించాలనీ, వారు గృహాలలో కూడుకొన్నప్పుడు కూడ ప్రభు సంస్కారంలో పాల్గొనవచ్చని వివరించండి.

అందరు కలిసి ఎఫెసి 4:11–12 **కంఠస్థం చేయండి.**

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net